168) రామక్రియ

ప॥ మెచ్చు మెచ్చుకుంటే మాను మించి నే నాడకమాన। అచ్చపునీసూత్రధారి నవధారు దేవ॥

చ॥ వొక్కడ నే జీవుడను వోహో హరీ।పెక్కుబహురూపాలే పెంచి యాడితి।
తక్కినయింద్రియములే తగుమేళము। అక్కజపువిద్యవాడ నవధారు దేవ॥

చ॥ సూటి నించుకంతవాడ జూడవే హరీ। వీటిసంసారపుబారి విద్య లాడితి।
పాటినాకర్మమే క్రియాభాషాంగము। ఆటవాడ నింతె నేను అవధారు దేవ॥

చ॥ చేరి చిత్తగించుమీ శ్రీవేంకటేశ నేడు।మేరతో భక్తినేమోకుమీద నాడేను।
యీరానిపదవులు యిచ్చితి నాకు। ఆరితేరి గెలిచితి నవధారు దేవ॥